**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 2 సోమవారం, ఏప్రిల్ 1, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల : 2


## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి

**ఇప్పటి వరకు 13 మంది అభ్యర్థుల ప్రకటన**

**పెండింగ్‌లోని నాలుగు స్థానాల్లో అభ్యర్థులపై అధిష్ఠానంతో చర్చించనున్న సీఎం**

**ఇప్పటికే ఆయా నియోజకవర్గాల నుంచి అభిప్రాయాలు సేకరించిన స్క్రీనింగ్ కమిటీ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. కాంగ్రెస్ పార్టీ 13 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో నాలుగు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థులను ఫైనల్ చేయడానికి రేపు ఢిల్లీ వెళ్లనున్నారు. అధిష్ఠానంతో మాట్లాడి, ఆశావహులపై చర్చించి అభ్యర్థుల ప్రకటన చేయనున్నారు. పెండింగ్‌లో ఉన్న నియోజకవర్గాలకు సంబంధించి నేతల నుంచి స్క్రీనింగ్ కమిటీ అభిప్రాయాలను సేకరించింది. పోటీ ఎక్కువగా ఉండటంతో రేపు అధిష్ఠానంతో చర్చించి పేర్లు ఖరారు చేస్తారు.

**కేకే ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు మధ్యాహ్నం కే కేశవరావు నివాసానికి వెళ్లారు. కేకే కూతురు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేకే కూడా కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. ఆయన చేరిక కాస్త ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. కేకే నివాసానికి వెళ్లిన వారిలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, వివేక్, తదితరులు ఉన్నారు.



## ఎండిన పొలాలను పరిశీలించిన కేసీఆర్

**జనగామ, సూర్యాపేట జిల్లాల్లో మాజీ సీఎం టూర్**

**ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ నుంచి ఉదయం బయలుదేరిన కేసీఆర్**

**దారవత్ తండా మహిళా రైతుకు ఆర్థిక సాయం చేస్తామని హామీ**

సాగునీరందక జనగామ, సూర్యాపేట జిల్లాల్లో ఎండిపోయిన పంటలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటల పరిస్థితిని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయి గోసపడుతున్న రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఆదివారం ఉదయం ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ నుంచి బయల్దేరిన కేసీఆర్.. జనగామ జిల్లా దేవరప్పుల మండలం దారవత్ తండాకు చేరుకున్నారు. తండాలో ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించారు. మహిళా రైతు సత్తవ్వ సమస్యలు విన్న కేసీఆర్.. ఆమె కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడి నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి వెళ్లిన కేసీఆర్.. అర్వపల్లి, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించారు. పంట పొలాలను, ఎండిన పంటలను పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మధ్యాహ్నం 3 గంటలకు మీడియాతో మాట్లాడతారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. అక్కడి నుంచి నల్గొండ జిల్లా నిడమనూరు మండలంలో ఎండిన పంటపొలాలను పరిశీలించి సాయంత్రం తిరిగి ఎర్రవెల్లి ఫాంహౌస్ కు బయలుదేరుతారని పేర్కొన్నాయి.



**మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి**

## సీతారాంనాయక్‌పై కేసు నమోదు

**నిన్న భద్రాచలం సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న సీతారాంనాయక్**

**మూలవిరాట్ ఫొటోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేసిన అనుచరులు**

**తీవ్రంగా పరిగణించి పోలీసులకు ఫిర్యాదుచేసిన ఈవో రమాదేవి**

భద్రాద్రి రామయ్య మూల విరాట్ ఫొటోలు తీశారంటూ మహబూబాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌పై భద్రాచలం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సీతారాంనాయక్ నిన్న సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు నిబంధనలకు విరుద్ధంగా స్వామివారి మూలవిరాట్ ఫొటోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు. మూలవిరాట్ ఫొటోలు తీయడం నిబంధనలకు విరుద్ధం కావడంతో ఆలయ ఈవో రమాదేవి దీనిని తీవ్రంగా పరిగణించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీతారాంనాయక్‌పై కేసు నమోదుచేసిన పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.



## ఆ 2 పార్టీలు విషం లాంటివి: ఖర్గే

ఢిల్లీ: దేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన ఇండియా కూటమి బహిరంగసభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పార్టీలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో బీజేపీ నియంత పాలన సాగిస్తోంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ రెండూ విషం లాంటివి. ఆ విషాన్ని రుచి చూస్తే.. ప్రాణాలు కోల్పోవడం ఖాయమని అన్నారు. బీజేపీ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయకూడదనే ఉద్దేశ్యంతో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. మీకు ప్రజాస్వామ్య పాలన కావాలా? నియంతృత్వ పాలన కావాలా.. మీరే తేల్చుకోవాలి. నియంతృత్వానికి మద్దతిచ్చే బీజేపీ పార్టీని దేశం నుంచి తరిమి కొట్టాలి అని ఖర్గే అన్నారు. సభలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం కోరుకునే వారు చేతులెత్తండి.. అనగానే అంతా చేతులెత్తారు.

## ప్రజల్లో ఇంత కసి ఎప్పుడూ చూడలేదు.. అనుమానమే లేదు... గేమ్ ఈజ్ ఓవర్: ఎమ్మిగనూరులో చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో ప్రజాగళం సభలో వాడీవేడిగా ప్రసంగించారు. నమ్మిన వాళ్లను నట్టేట ముంచిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. ఈసారి ఎన్నికల్లో ఫ్యాన్ ముక్కలై చెత్త కుప్పలోకి పోతుందని అన్నారు. జగన్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రజల్లో ఇంత కసి ఎప్పుడూ చూడలేదు అని వెల్లడించారు. ఇంత మధ్యాహ్నం వేళ ఎండను కూడా లెక్కచేయకుండా జనం వచ్చారు... ఈ మీటింగ్ చూశాక అనుమానమే లేదు... గేమ్ ఈజ్ ఓవర్... కూటమి అన్ స్టాపబుల్... ఎవరైనా అడ్డం వస్తే సైకిల్ (టీడీపీ) తొక్కుకుంటూ పోతుంది... గ్లాసు (జనసేన) కూడా ఎక్కడిక్కడ కుమ్మేసుకుంటూ పోతుంది... పువ్వు (బీజేపీ) కూడా కలుస్తుంది కాబట్టి ఆహ్లాదకరంగా ఉంటుంది... అని మూడు పార్టీల కూటమి గురించి చంద్రబాబు వివరించారు. జగన్ కు ఓటు వేస్తే మన నెత్తిన మనమే చెత్త వేసుకున్నట్టు అని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందా... రాష్ట్రంలో కరవు కనిపించడం లేదా? తాగడానికి నీళ్లు ఉన్నాయా? ఇక్కడ జగన్ కు బిందెలతో నిరసన తెలిపారు... అవునా, కాదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. కానీ... అన్ని ఊళ్లకు నీళ్లిచ్చాను, నా ముద్ర ఉంది అని చెప్పుకుంటున్నాడు... ఏంటి నీ ముద్ర, ఎక్కడుంది నీ ముద్ర? తాగడానికి మంచి నీళ్లు ఇవ్వలేని నువ్వు ముద్ర గురించి మాట్లాడతావా? ఈ ప్రాంతంలో ఒక్క తట్ట మట్టి వేయని నువ్వు ముద్ర గురించి మాట్లాడతావా? అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. "రాయలసీమలో 102 ప్రాజెక్టులు క్యాన్సిల్ చేశాడు. నేను గతంలో సీమ ప్రాజెక్టులకు రూ.12 వేల కోట్లు ఖర్చుపెడితే, ఇతడు ముష్టి రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టాడు. ఈ ప్రాంతానికి హెచ్ఎల్ సీ, గురు రాఘవేంద్ర, గుండ్రేవుల ప్రాజెక్టులే శరణ్యం. ఈ ప్రాంతానికి ఒక్క తుంగభద్ర తప్ప వేరే నీళ్లు రావు. అలాంటి ప్రాజెక్టులను నేను ముందుకు తీసుకెళితే, ఈ దుర్మార్గుడు అధికారంలోకి వచ్చాక ఒక్క పని కూడా చేయలేదు. ఈ ప్రాంతం నుంచి కూలీ పనుల కోసం బెంగళూరు, హైదరాబాద్, గుంటూరు, గోదావరి జిల్లాలకు వెళ్లే పరిస్థితి ఉంది. నేను మీకు అండగా ఉంటా. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తా... ఈ కర్నూలు జిల్లా దశ దిశ మార్చి మీ భవిష్యత్తును మార్చుతా. ఈ ఎమ్మిగనూరు గడ్డపై నుంచి చెబుతున్నా... జగన్ రాయసీమ ద్రోహి... ఒక్క ఓటు కూడా వేయొద్దు. ఈ ప్రాంతంలో అనేక వెనుకబడిన కులాల వారికి అభ్యర్థులుగా టికెట్లు ఇచ్చాం. టీడీపీ డీఎన్ఏలోనే బీసీ ఉంది. బీసీలను గుండెల్లో పెట్టుకునే పార్టీ టీడీపీ" అని స్పష్టం చేశారు.



## నేడు మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఇలా..

**పుట్టపర్తి: మేమంతా సిద్ధం 5వ రోజు సోమవారం (ఏప్రిల్1) షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల ఆదివారం విడుదల చేశారు. యాత్రలో భాగంగా సీఎం జగన్ ‘ శ్రీసత్యసాయి జిల్లాలోని సంజీవపురం వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బస ప్రాంతం నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి బత్తలుపల్లి, రామాపురం, కట్ట కిందపల్లి, రాళ్ళ అనంతపురం, ముదిగుబ్బ, ఎన్ఎస్‌పీ కొట్టాల, మలకవేముల మీదుగా పట్నం చేరుకుంటారు. పట్నం నడింపల్లి, కాళసముద్రం, ఎర్ర దొడ్డి మీదుగా కుటాగుళ్లకు చేరుకుని మధ్యాహ్న భోజన విరామం తీసుకుంటారు. అనంతరం బయలుదేరి కదిరి చేరుకుంటారు. అక్కడ పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో మైనారిటీ సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మోటుకపల్లె మీదుగా జోగన్నపేట, ఎస్.ములకలపల్లె, మీదుగా చీకటిమనిపల్లెలో రాత్రి బసకు వెళతారు.**



## సార్వత్రిక ఎన్నికల్లో రౌడీ షీటర్ లో జాగ్రత్తగా ఉండాలని దెందులూరు ఎస్సై స్వామి వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మార్చ్ 31 ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య యొక్క ఆదేశాలపై ఈ రోజు అనగా 31.03.2924 వ తేది నాడు పెదవేగి సీఐ శ్రీనివాస్ కుమార్ యొక్క ఆధ్వర్యంలో దెందులూరు ఎస్సై స్వామి మరియు వారి యొక్క సిబ్బంది దెందులూరు పోలీస్ స్టేషన్ వద్ద దెందులూరు మండలంలో నివాసం ఉంటున్నటు వంటి రౌడీ షీటర్ లకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వారు ప్రవర్తించవలసిన విషయాలపై కౌన్సిలింగ్ ను నిర్వహించినారు ఈ సందర్భంగా దెందులూరు ఎస్సై స్వామి రౌడీ షీటర్లతో మాట్లాడుతూ రౌడీ షీటర్ల యొక్క జీవన విధానం గురించి మరియు యొక్క కుటుంబ పరిస్థితులను గురించి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు, రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజాశాంతికి భంగం కలిగేలగా ఎవరైనా ప్రవర్తించిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని పార్టీలపై అభిమానం ఉన్నవారు ఎదుట పార్టీల పట్ల విష ప్రచారం చేయడం గానీ వ్యక్తిదోషణ చేయడం గాని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో పెట్టేటటువంటి పోస్టింగులను పై స్పందించడం కానీ చేయరాదని ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషనర్ యొక్క నియమ నిబంధనల ప్రకారం తూచా తప్పకుండా నడుచుకోవాలని అందులకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల మీపై చర్యలు తీసుకుంటామని దెందులూరు ఎస్సై స్వామి గారి హెచ్చరించినారు



## ఇంటూరి రాజేష్ కార్యాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహణ

కందుకూరు జనసముద్రం న్యూస్ మార్చి 31 నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు శ్రీ ఇంటూరి రాజేష్ గారి కార్యాలయంలో ఆదివారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుతూ పలు రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ మాత్రానమః గణపతి పూజ పుణ్యాహవచనం రక్షా సూత్ర ధారణ అధిదేవత. ప్రత్యధి దేవత సహిత నవగ్రహ మంటప ఆరాధన, మరియు. ఏకాదశ రుద్ర సమిత. నవదుర్గ కలశ ఆవాహన మరియు ప్రత్యంగిరా దేవి ఆవాహ ఆర్చన పూజా కార్యక్రనుములునిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఇంటూరి రాజేష్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,తెలుగు యువత పాల్గొన్నారు.



## ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు జనసముద్రం న్యూస్ మార్చి 31 కందుకూరు:లోక రక్షకుడు తప్పిపోయిన గొర్రెల కాపరి పునరుద్ధానుడు ప్రభువైన ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచిన పర్వదినం పురస్కరించుకొని ఈరోజు కందుకూరు జెడి బి యం చర్చిలో ఈస్టర్ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో బుర్రా మధుసూదన్ యాదవ్ గారు పాల్గొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని అన్నారు శాంతి సమానత్వం మనుషులందరి స్వేచ్ఛ కోసం ప్రభువైన ఏసుక్రీస్తు ప్రబోధనలు చేశారని మానవాళి విముక్తి కోసం ఆ మార్గం తోడ్పడుతుందని ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సంఘ కాపరి దువ్వూరి యాకోబు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం అందించారు



## పొట్ట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నాయకుల కలయిక

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మన ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ఆహ్వానం మేరకు. నేడు పుట్టా మహేష్ యాదవ్ ని జిల్లా అధ్యక్షులు మరియు టిడిపి బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులు మరియు ముఖ్య నాయకులు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మన పోలవరం నుంచి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు పోలవరం టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ ,పోలవరం నియోజకవర్గ మండల అధ్యక్షులు,మరియ మూడు పార్టీల కార్యకర్తలుపాల్గొన్నారు.తధనంతరం మీడియా సమావేశం లో పాల్గొన్నారు.

## శేషగిరి శేషగిరి. సాయి మనోజ్ పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి 31 ఏలూరు, సపోటా తోట, రాజరాజేశ్వరి నగర్, ప్లాట్ నెంబర్ 302, శ్రావ్యా టవర్స్శేషగిరి. నాగేశ్వరరావు, శేషగిరి. శ్రీదేవి , దంపతుల ప్రధమ కుమారుడు, శేషగిరి సాయి మనోజ్ పుట్టినరోజు సందర్భంగా అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్, కాశీ నగరమునందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో శేషగిరి సాయి మనోజ్ పుట్టినరోజు సందర్భంగా31-03-2024 ఆదివారం ప్రత్యేకమైన ఖరీదైనగొప్ప అన్నదానం జరిపించారు గత వారం రోజుల క్రితం జీవనజ్యోతి ఆనంద నిలయం సందర్శించిన శేషగిరి నాగేశ్వరరావు శేషగిరి శ్రీదేవి దంపతులు నేడు శేషగిరి కుటుంబ సభ్యులు మరియు వారి బంధువులు,, శేషగిరి సాయి మనోజ్ తమ్ముడు, శేషగిరిప్రణీత్ శ్రీ వాస్తవసాయి మనోజ్ మేనత్త, కోదాడ గంగాభవాని, సాయి మనోజ్ రెండో మేనత్త పరాంకుశం. పద్మావతి, మరియు శేషగిరి నాగేశ్వరరావు శేషగిరి శ్రీదేవి శేషగిరి మనోజ్ పుట్టినరోజు పేదల ఆకలి తీర్చాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు మానవసేవే మాధవసేవ మానవత్వం మన అందరిదీ అను నినాదం పైన వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు గొప్ప అన్నదానం ఏర్పాటు చేశారు



31-03-2024 తేదీన మధ్యాహ్నం 12 గంటల నుండి దాదాపు మూడు గంటల వరకు గొప్ప అన్నదానం శేషగిరి సాయి మనోజ్ పుట్టినరోజు సందర్భంగా అందరి ఆకలి తీర్చున శేషగిరి సాయి మనోజ్ పుట్టినరోజు గొప్ప అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా పత్రికా ప్రకటన ద్వారా పత్రికా రంగానికి ఒక ప్రకటన ద్వారా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్యఅన్నదాన ఆశ్రమం బృందం తెలిపారు



## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

జనసముద్రంన్యూస్ మార్చి 31, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం.మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో గల వైసీపీ పార్టీకి చెందిన కొండా చౌడయ్య, పోర్లు శివయ్య అను వారు టిడిపి, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామిశెట్టి సైదారావు, టిడిపి నాయకులు ఓట్టే శ్రీనివాసరావు మరికొందరు నాయకులు పాల్గొన్నారు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.





## దావుపల్లి తండాలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

### పాల్గొన్న జూలకంటి గౌతమ్ రెడ్డి, టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, మార్చి 31, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని దావుపల్లి తండాలో శనివారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా గౌతమ్ రెడ్డి టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి గౌతమ్ రెడ్డి, కుర్రి శివారెడ్డి,వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గంధం మల్లయ్య , పల్నాడు ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్ మరియు టీడీపీ జనసేన,నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కంభంపాడు, గన్నవరం గ్రామాలలో జరిగిన బీసీ డిక్లరేషన్, సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమం

జనసముద్రంన్యూస్ మార్చి 31, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం. మండలంలోని కంభంపాడు, గన్నవరం గ్రామాలలో బీసీ డిక్లరేషన్, సూపర్ సిక్స్ పథకాలు నూర్ భాషా సామాజిక ఆర్థిక పాంప్లెట్స్ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టడం జరిగినది. ఖమ్మంపాడు గ్రామం డోర్ టు డోర్ పాంప్లెట్ గన్నవరం లో కూడా పంచడం జరిగింది. అదేవిధంగా టిడిపి అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు ని, జూలకంటి బ్రహ్మారెడ్డి ఇద్దరినీ సైకిల్ గుర్తుకి రెండు ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మౌలాలి, షేక్ ఇమాంస, షేక్ మస్తాన్, షేక్ మస్తాన్ వలి, షేక్ సైదా మరియు గ్రామం నూర్ భాషా సభ్యులు పాల్గొన్నారు.



## పుట్టా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నాయకుల కలయిక

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధిఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మన ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ఆహ్వానం మేరకు. నేడు పుట్టా మహేష్ యాదవ్ ని జిల్లా అధ్యక్షులు మరియు టిడిపి బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థులు మరియు ముఖ్య నాయకులు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మన పోలవరం నుంచి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు పోలవరం టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ ,పోలవరం నియోజకవర్గ మండల అధ్యక్షులు,మరియ మూడు పార్టీల కార్యకర్తలుపాల్గొన్నారు.తధనంతరం మీడియా సమావేశం లో పాల్గొన్నారు.



## చర్చి లో జరిగే ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్న పివిఆర్

జనసముద్రంన్యూస్ మార్చి 31, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.పట్టణంలోని సుద్దగుంతల కాలనీలో గల ఒసన్న మందిరం లో ఈస్టర్ పండుగ సందర్భంగా చర్చిలో ప్రార్ధన కార్యక్రమం ఏర్పాటు జరిగింది. ఈ ప్రార్థన కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్ ,చర్చి పాస్టర్ మరియు మరికొంతమంది వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## భైరవుని పాడు లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్ మార్చి 31, పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం. మండలంలోని భైరవుని పాడు గ్రామంలో "బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ " కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వీరస్వామి యాదవ్ , జనసేన మాచర్ల మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు , బోయ గోపి రెడ్డి, పందర బోయిన లింగరాజు , జింకల సైదులు , జింకల శ్రీను, గుర్రపు శాల అమరయ్య , గుర్రపు శాల చిన్న వెంకట రాములు, జానపాడు సైదులు, ఆలేడు దావీదు , తదితర గ్రామ నాయకులు అందరూ కలిసి పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## పుష్పలంకరణ వేడుకలో పోలవరం నియోజకవర్గం ఉమ్మడి నాయకులు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లాపోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండలం డిప్పకాయలపాడు గ్రామంలో కడిమి పుష్పాలంకరణ వేడుక ఆహ్వానం మేరకు. నేడు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , పోలవరం నియోజకవర్గం జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు పాల్గొని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తోట రవి జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము పోలవరం మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని గ్రామ కమిటీ అధ్యక్షుడు రత్న కుమార్, రామదండు, కరకు వెంకటేశ్వరరావు ,సాయి రాకేష్ నాయకులు జనసైనికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## పుణ్యపు అచ్చయ్య కుటుంబానికి అండగా ఉంటానన్న జూలకంటి

### మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

జనసముద్రంన్యూస్, మార్చి 31, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి మండలం.మండలంలోని ఒప్పిచెర్ల గ్రామానికి చెందిన పున్యపు అచ్చయ్య అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యంతో భాద పడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల నియోజకవర్గ టిడిపి, జనసేన ,బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మట్టి ఖర్చుల నిమిత్తం 5,000 రూపాయలు సహాయం అందించడం జరిగింది. వారి కుటుంబానికి తోడు ఉంటానని జూలకంటి బ్రహ్మానందరెడ్డి హామీ ఇవ్వడం జరిగింది.



## చింత పల్లి లో బాలరాజు తో అభిమానులు భేటీ

జన సముద్రం న్యూస్ తేదీ 31అల్లూరి సీతారామరాజు జిల్లాడి. ఎం. కె.స్వామి జిల్లా ఇంఛార్జిచింత పల్లి లో బాలరాజు తో అభిమానులు భేటీ అయ్యారు అయితే ఎందుకు ఇలా జరిగింది అని అభిమానులు, భేటీ లో బాల రాజు ను అడిగి తెలుసుకున్నారు, ఇది ఎవరీ ప్రమేయం లేకుండానే ఇలా జరిగిందఅనీ అభిమానులు,,బాలరాజు, ను ఆరా తీయడం జరిగిందనీ సమాచారం,,బాలరాజు,పార్టీ యొక్కనిర్ణయాలను, గౌరవించాలని, అభిమానులను బల పరచారు. అయితే!! కొందరు మాజీలు,, కొందరు తాజాలు ఎలా మాకువారికీ సఫార్ట్ చెయ్యాలి అని ప్రశ్నించారుఅభిమానులు.గత ఐదు సంవత్సరాలు పదవుల అనుభవించినవారు పార్టీకి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిన వారే మరల ఊరేగుతుంటే వారి గ్రామాల్లో ఉండలేని వారు మా దగ్గరకు వచ్చి ఊరేగుతూ ఉంటే!!మేము సపోర్ట్ చేయలేమని కొందరు ,,కనీస అభ్యర్థులు మాకు ఓటు కూడా అడగడం లేదు మేము మీ పార్టీ వారం కాద అని ప్రశ్నించినట్లు? ఇలాగైతే మా దారి మేము చూసుకుంటాము అన్నట్లు తెలిసింది.



## అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కృషివేద క్రాప్ సైన్సెస్ ఎండీ తిరుమల రావు

అనంతపురం,జనసముద్రం న్యూస్,మార్చి 31: అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుబాటి వెంకట ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చం అందజేసిన కృషివేద క్రాప్ సైన్సెస్ ఎండీ తిరుమల రావు మరియు గ్లోబల్ హ్యూమన్ రైట్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొనంకి ప్రకాష్ నాయుడు, జనరల్ సెక్రెటరీ అమర్ మరియు మిత్ర బృందం

# ఆశీర్వదించండి..అనుక్షణం అండగా ఉంటా

**ఈసారి ఎన్నికలు జరిగేది మన పల్నాడు అభివృద్ధి గురించే**

**ప్రతి ఒక్కరూ మనసు పెట్టి కలిసికట్టుగా పనిచేయాలి**

**మాచర్ల గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలి**

**దుర్గి మండలంలో నీటి సమస్య అధికంగా ఉంది.. పరిష్కారం చేసుకోవాలి**

**దుర్గి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో లావు శ్రీకృష్ణ దేవరాయలు**





జనసముద్రంన్యూస్, మార్చి 31, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, దుర్గి.ఈ ఎన్నికలు మన పల్నాడు ప్రాంత అభివృద్ధి కి సంబధించినవి అని, ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కలసి కట్టుగా పని చేస్తేనే.. మాచర్ల గడ్డ మీద తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే సమయమొస్తుందని లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. గత కొన్ని ఎన్నేళ్లుగా మాచర్లలో టిడిపి జెండా ఎగరలేదని, ఇప్పుడు మంచి సమయం వచ్చిందని, ప్రతిష్టాత్మకంగా భావించి ఎన్నిక నిర్వహించుకోవాలని అన్నారు. ఆదివారం దుర్గిలోని సత్య సాయి కళ్యాణ మండపంలో జరిగిన,, మండల ముఖ్య నాయకుల సమావేశం లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. గత ఐదేళ్లలో నేను ఏ పార్టీలో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమానికి, పల్నాడు అభివృద్ధికే నా ఎంపీ పదవిని, నా సమయాన్ని కేటాయించానన్నారు. మరో మారు పల్నాడు ప్రజలు ఆశీర్వదిస్తే అనుక్షణం అండగా ఉంటానని తెలిపారు.ప్రతీ గ్రామ సమస్యలను తెలుసుకుంటూ.. .మండ లంలోని ప్రతి గ్రామ నాయకులను విడివిడిగా కలిశారు. నాయకులని ఏకతాటి మీదకు తెచ్చేలా, సమిష్టిగా పనిచేసేలా శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడారు. ప్రతి గ్రామంలో అధికంగా నీటి సమస్య ఉందని నాయకులు శ్రీ కృష్ణ దేవరాయలు దృష్టికి తీసుకురాగా,, దీనికకి వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేస్తానని తెలిపారు. అధికారంలోకి రాగానే ఎంపీ నిధులతో నీటి సమస్య పరిష్కారానికి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వరికె పుడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతామని, గోదావరి జలాలతో సాగర్ కుడి కాలవకు నీటి తెచ్చుకునే ప్రాజెక్టు ను ముందుకు తీసుకు వెళ్తానని చెప్పారు.

# భద్రాచలం కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడమే లక్ష్యం: చేవా శివరామకృష్ణ.**



పినపాక , మార్చి 31,జనసముద్రం న్యూస్. కిమ్స్ హాస్పిటల్ భద్రాచలం వారు అందించే ఉచిత వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కిమ్స్ హాస్పిటల్ నిర్వాహకులు చేవా శివరామకృష్ణ, బాబు రెడ్డి అన్నారు. ఆదివారం కిమ్స్ హాస్పిటల్, భద్రాచలం ఆధ్వర్యంలో పినపాక మండలం,పోతిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 500కుపైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కురం రవి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌకర్యార్థం నిరుపేదలున్న ప్రాంతంలో వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని, వైద్య శిబిరంలో 18రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈసీజి, ఈఎంటీ, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.వైద్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో కిమ్స్ హాస్పిటల్ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత నిరుపేదలకు నాణ్యమైన వైద్యం, ఉచిత మందులు వారి గడప వద్దకు చేరుకోవాలని వైద్య శిబిరాన్ని నిర్వహించిందని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ఆదిములం కిరణ్ కుమార్ (నుర్యాలజిస్ట్), హరికృష్ణ( జనరల్ మెడిషన్),ప్రసాద్ రాజు (ఎముకలు, కీళ్లు వైద్యులు) గోళ్ళ అనూష (చర్మ వ్యాధి నిపుణులు) పాల్గొన్నారని, పలు రకాల వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హాస్పిటల్ అకౌంటెంట్ వెంకటేష్, మార్కెటింగ్ మేనేజర్లు వెంకటేశ్వరరావు,రవి, హాస్పటల్ సిబ్బంది, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకుడు గట్ల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తుంది

**అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగళ్ళమ్మ బస్తి,పీజేఆర్ నగర్ ఫేస్.2 బస్తి బిఆర్ఎస్ పార్టీ నుండీ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి మార్చి 31 జనసముద్రం న్యూస్ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు.ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని జగదీశ్వర్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస,రాజా,సత్యనారాయణ,ఓట్స్ రవి,రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయుడు,నాయక్,కొండా రెడ్డి,కిషన్,రాజేష్,అనిల్,శైలేష్,రాజేష్,రెడ్యా నాయక్,నర్సింహ,శ్రీను,గంగా నాయక్,భాగ్య రాజు,యేసు,కరుణాకర్,ఈశ్వర్,నాగరాజు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు..



## ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల నూతన కార్యవర్గం ఎంపిక

### అధ్యక్షులుగా కడారి గంగరాజు

### ప్రధాన కార్యదర్శిగా కల్లేపల్లి అరవింద్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):తేదీ 30.3.2024 శనివారం రోజున చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ నందు మండల స్థాయి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎంపిక కొరకు గొలిపెల్లి మోహన్ అధ్యక్షతన సమావేశం సమావేశం ఏర్పాటు చేయడమైనది ఇట్టి సమావేశంలో సభ్యులందరి సమక్షంలో కడారి గంగరాజు అధ్యక్షులుగా కల్లేపల్లి అరవింద్ ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది. ఇట్టి సమావేశంలో జి మోహన్, జి రాజమల్లయ్య, ఎస్ అంజయ్య, కె రత్నం, ఎస్ శ్రీనివాస్, కె కనకయ్య, కే రాజలింగం, కే శంకరయ్య, కే శ్రీనివాస్, కే చంద్రయ్య, టి రత్నం, పి శ్రీనివాసు, ఎస్ సునిల్, ప్రశాంత్, హరీష్, చింటు..తో పాటు మండల పరిధిలోని గల గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు మొదలగువారు పాల్గొన్నారు.



## నాలుగు సంవత్సరాల అబ్బాయికి ఆపన్న హస్తం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండల కేంద్రంలోని బిసి కాలనీలో నివసిస్తున్న మారంపెల్లి నాగభూషణం కుమారుడైన రాజు సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. రాజు కుమారుడైన విశ్వక్ సేన్ అను నాలుగు సంవత్సరాల అబ్బాయి ఇప్పుడు తాత గారైన నాగభూషణం దంపతుల వద్ద ఉంటున్నాడు. తన మనుమడి గురించి వివరాలతో "విద్య ఫౌండేషన్" ను సంప్రదించడం జరిగింది. వివరాలు తెలుసుకొని అబ్బాయి చదువు పూర్తయ్యేంత వరకు చదివించడానికి విద్య ఫౌండేషన్ ముందుకు రావడం జరిగింది.అబ్బాయి భవిష్యత్తులో పై చదువులపై ఆసక్తి ఉన్న దాతల సహకారంతో చదివిస్తామని గత సంవత్సరం ఇద్దరిని తీసుకున్నామని ఈ అబ్బాయితో ముగ్గురికి ఆపన్నహస్తం అందించినట్టవుతుందని ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో సభ్యులు సామల వెంకటేశం, కటుకం నారాయణ, దాసరి మునిందర్, పైడా మహేష్, సిరిపురం శేఖర్ తదితరులుపాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## -సీఎం రేవంత్ రెడ్డికి టీడబ్ల్యూజేఎఫ్ వినతి

జన సముద్రం న్యూస్ హైదరాబాద్ బ్యూరో, మార్చి 30: రాష్ట్రంలోని జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కార్యదర్శులు ఎస్ కే సలీమ, బి.జగదీశ్వర్, ఈ. చంద్రశేఖర్ తదితరులు సీఎంను కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల ఇండ్లస్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అన్ని కార్పొరేట్, ప్రయివేటు ఆస్పత్రుల్లో పనిచేసేలా కొత్త హెల్త్ కార్డుల విధానం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అక్రెడిటేషన్ కార్డు మీద జర్నలిస్టులను సచివాలయంలోకి అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ మీడియా అకాడమీలో అన్ని పత్రికల సంపాదకులతో పాటు జీవో 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని జర్నలిస్టు యూనియన్లకు మీడియా అకాడమీ సభ్యత్వం కల్పించాలని వారు సీఎం ను కోరారు. మహిళా జర్నలిస్టుల, చిన్న, మధ్య తరహా పత్రికల పరిష్కారించాలని అన్నారు. ఇందుకు స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల తర్వాత జర్నలిస్టుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# బిజెపి ఆధ్వర్యంలో లాబర్థి సంపర్క్ అభియాన్

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మార్చ్ 31:లాబర్ది సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు హుజూరాబాద్ పట్టణంలోని 32,37 బూత్ లలోని కేంద్ర పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి వారికి తెలిసి పొందిన లబ్దినే కాకుండా ఉచిత వాక్సిన్, ఉచిత రేషన్ ఇలా అనేక పథకాలు మీరు పొందారని అందుకే మీరు మోడీగారిని బలపరిచి బీజేపీకే ఓటెయ్యాలని కోరటం జరిగింది.. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, 32,37 బూత్ అధ్యక్షులు మునిగంటి నాగరాజు, ఆవుల సదయ్య, ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ తేలుకుంట్ల శ్రీనివాస్ మరియు పట్టణ సెక్రటరీ భాస్కర్ యాదవ్ పాల్గొనటం జరిగింది..



# మైక్రో డొనేషన్ ప్రారంభించిన శేఖర్ రెడ్డి యాదగిరి

వెల్దండ,ఏప్రిల్,01 ( జన సముద్రం న్యూస్)భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు వెల్దండ మండల కేంద్రంలో మైక్రో డోనేషన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సమావేశంలో అసెంబ్లీ ఇన్చార్జి శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు యాదగిరి,మాట్లాడుతూ నమో వ్యాప్ లో మైక్రో డొనేషన్ అనే కార్యక్రమాన్ని వెల్దండ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ అధ్యక్షుడు 20 మంది కార్యకర్తలతో కార్యక్రమాన్ని చేయాలని కోరారు,అలాగే ఏప్రిల్ 6 తారీకు బిజెపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి బూతులోని బూత్ అధ్యక్షుడు జెండా ఆవిష్కరించాలని కోరారు,కార్యక్రమంలో,మండల ప్రధాన కార్యదర్శి అందోజు శ్రీనివాస చారి, బీజేపీ సీనియర్ నాయకులు జంగయ్య, బలస్వామి రామస్వామి శశిధర్ రెడ్డి కంఠం రవికుమార్ వెంకటేష్ కొమ్ము వెంకటయ్య మధుసూదన్ రెడ్డి దేవేందర్ రెడ్డి మట్ట విష్ణు వెంకటయ్య పెంటయ్య నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది



# ఘని షాహిద్ సేవా సమితి

## ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ ప్యాకిట్ల పంపిణీ

దామరచర్ల మండలం.మార్చి 31.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని శ్రీ పొలిమేర ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా ఘని షాహిద్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేయడం జరిగినది,ఘని షాహిద్ మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కలగకుండా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశామని మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తామని పొలిమేర ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు,ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ఖాదర్,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సద్దాం,మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే గాలిబు,ఎంఆర్ పిఎస్ జిల్లా నాయకులు సందాల శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యం తో రంజాన్ తోఫా ఇంతియాజ్ ఆధ్వర్యంలో పంపిణి

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని స్థానిక ఇస్లాంపూర మసీదు వద్ద రంజాన్ మాసం సందర్బంగా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిరుపేద ముస్లిం మైనారిటీలకు ఆదివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో 2,00,000/-లక్షల రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణి చేసారు.ఈ సందర్బంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మెన్ నదీమ్ ఖాన్ సౌజన్యంతో నిరుపేద ముస్లిం మైనారిటీ లకు రెండు లక్షల రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణి చేయడం జరిగిందని అన్నారు.అలాగే సరుకులు అందుకున్న నిరుపేద లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మాకు మేరాజ్ గ్రూప్ వారు సరుకులు అందిస్తున్నారని వాటితో మేము మా పిల్లలు హాయిగా రంజాన్ పండుగ జరుపుకుంటున్న మని తెలిపారు.నదీమ్ ఖాన్



కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫర్ సొసైటీ ఉపాధ్యక్షులు షానూర్,రషీద్, జిలాని, అసద్, గౌరీ, ఫయాజ్, అదిల్,సిరాజ్,షకీల్,ముక్తర్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సహకారంతో మాడ

## లోన్లు మంజూరు చేయించిన శంకర్ నాయక్

వెల్దండ,ఏప్రిల్,01(జన సముద్రం న్యూస్)వెల్దండ మండలంలోని గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న గిరిజనులు మాడ లోన్ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాణావత్ శంకర్ నాయక్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న 60 మాడ లోన్లను మంజూరు చేయించారు,ఈ కార్యక్రమంలోగిరిజన మండల అధ్యక్షుడు పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ముత్యాలమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

దామరచర్ల మండలం. మార్చి 31.(జనసముద్రం న్యూస్): దామరచర్ల మరియు తాళ్ల వీరప్పగూడెం గ్రామాలకు పొలిమేరలో ఉన్న ముత్యాలమ్మ తల్లి జాతరను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు,ఇట్టి జాతరలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు,వారికి ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు,అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇరు గ్రామాల మధ్యలో ఉన్న ముత్యాలమ్మ తల్లి నీ పొలిమేర ముత్యాలమ్మ తల్లిగా ప్రజలు కొలుస్తున్నారని ఆలయ కమిటీ ప్రతిఏటా ఘనంగా జాతరను నిర్వహించడం సంతోషకరమని అన్నారు,అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్

## సెంటర్ ను సందర్శించిన:బిజెపి ఎంపీ అభ్యర్థి బూర

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్ కేంద్రాన్ని భువనగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సందర్శించారు.ఆయనకు నిర్వాహకులు మంగు శరత్ బాబు ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ట్రైనింగ్ లో ఉన్న వారికి ట్రైనింగ్ హ్యాండ్ బుక్ లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ప్రధాని మోదీ తీసుకొచ్చిన ఈ పథకం గొప్పది అన్నారు.ప్రతి మహిళ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# భువనగిరిలో మాజీ సీఎం కేసీఆర్ అభివాదం

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి నుండి జనగామ పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివాదం చేసుకుంటూ బయలుదేరారు.మాజీ సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎండి జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.31)జనసముద్రం న్యూస్ రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న భువనగిరి సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్.ముఖ్య అతిధులుగా కూరెళ్ళ విఠలాచార్య,సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ,ఏఆర్కే గ్రూప్ సిఎండి,క్రెడై ప్రెసిడెంట్ గుమ్మి రాంరెడ్డి,విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ మిర్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.



# పదవీవిరమణ సన్మానం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి.31స్థానిక దేవరకొండ వాసి ఆలంపల్లి శ్రీనివాసులు 36 సం. రాలు ఉపాధ్యాయుడుగా ప్రధానోపాధ్యాయులుగా విద్యావ్యవస్థకు సేవలందించి మార్చి 31న పదవీవిరమణ పొందిన సందర్బంగా వారిని దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి, ఆడిటర్ అంకం చంద్రమౌళి, వనం బుచ్చయ్య వారిని శాలువతో ఆత్మీయ సన్మానం చేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ గారి సేవలు ఇకముందు పెన్షనర్స్ సంఘానికి అందజేయాలని కోరినారు.శ్రీనివాస్ మాట్లాడుతూ నా తదనంతరం సమయం పెన్షనర్స్ సంఘ సేవలో పాలుగొంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో సమామాజిక సేవా వేత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, వారి మిత్రలు పాలుగోన్నారు.



# ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సమావేశాలు

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి.31,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు నరసింహ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాలు రెండు రోజుల పాటు జరగనున్నట్లు ఆయన తెలిపారు.రాబోయే ఎన్నికల్లో అభ్యుదయ వాదులను వామపక్ష వాదులను గెలిపించడం కోసం ప్రజానాట్యమండలి ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ముత్యాలు,దేశపాక రవి తదితరులు పాల్గొన్నారు




# గాయత్రి పంప్ హౌస్ నుండి వరద కాలువకు నీటి విడుదల

## ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావద్దు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):గతంలో పంటలకు సాగునీరు అందక నష్టం వచ్చిందని, నష్టపరిహారం చెల్లించాలని రైతులు అడిగితే వాళ్ల వాన పడి నష్టం వచ్చిందనుకోవాలని రైతులను హేళన చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు ధర్నా చేసే నైతిక హక్కు లేదు. గత ఏడాది భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోతే, స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రామడుగు మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి ఇక రాకు 10 వేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించాడు. చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు నష్టపరిహారాన్ని ఇప్పించలేని చేతగాని దద్దమ్మ మాజీ ఎమ్మెల్యే రవిశంకర్. గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గార్లకు చొప్పదండి నియోజకవర్గం రైతాంగం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.



## ఓప నూతన కార్యవర్గ సభ్యుల నియామకం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):పట్టణ కేంద్రంలో విశ్వ బ్రాహ్మణ అఫిషియల్ అండ్ ప్రొఫెసినల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి, జిల్ల అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ లు హాజరయ్యి అనంతరం వారు మాట్లాడుతూ పేద విశ్వబ్రాహ్మణ జాతికి సంబంధించిన కుటుంబాలను ఆదుకోవడానికి సర్వత్ర ముందు ఉంటామని, వివిధ వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చొప్పదండి ఓపా ముందంజలో ఉంటుందని విలువైన సలహాలను నూతన కార్యవర్గానికి మరియు సభ్యులకు అందజేశారు. నుతన కార్య వర్గ ప్రమాణ స్వీకార అనంతరం వారికి అందించిన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తిస్తూ విశ్వ బ్రాహ్మణ కుటుంబాలకు తగిన సాహాయ సహకారం అందిస్తూ ఉంటాం అని హర్షం వ్యక్తం చేసారు. అద్యక్షులు పెద్దపల్లి లక్ష్మణా చారి, గౌరవ అధ్యక్షులు గాలిపల్లి బ్రహ్మానందం, ముఖ్య సలహాదారు చామనపల్లి శంకర్ స్వామి, ప్రధాన కార్యదర్శి ముమ్మాడి హరికృష్ణ, ఆర్థిక కార్యదర్శి గోల్కొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తిప్పర్తి శ్రీనివాస్, గాలి పల్లి రమేష్, చిలకలూరి మహేష్, సహాయ కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, నర్సింగోజు ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోవులకొండ అనిల్, సభ్యులు మాధవాచారి, శ్రీనివాస్, లక్ష్మీరాజం, బ్రహ్మానందం, నరేష్ ఎన్నికైనట్లు తెలిపారు.



## మాజీ సీఎం కేసీఆర్ పొలం బాట

### ఎండిపోయిన పొలాల రైతులను రామశించిన మాజీ సీఎం కేసీఆర్

తుంగతుర్తి ప్రతినిధి మార్చి 31 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించి దయ్యాల వెంకటరమణ సురేష్ రైతులను పరామర్శించి ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు ఒక గుంట కూడా ఎండిపోలేదని కాల్వల నిండా నీళ్లు పారేదని తెలియజేశారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిండా వంద రోజులు గడవక ముందే కాలువలు సరిగా రాక కరెంటు సరిగా ఇవ్వక పంట పొలాలు ఎండిపోయాయని ఎద్దేవా చేశారు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో.... మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్ కంచర్ల భూపాల్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు హాలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ గొంగడి మహేందర్ రెడ్డి క్యామ మల్లేష్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ఎంపీపీ గుండెగాని కవిత రాములు గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బెల్లంపల్లి సెయింట్ మేరీ

## పాఠశాల విద్యార్థి కి ప్రీమియర్ సిఓఈలో సీటు

### రెండు దశల్లో జరిగిన ప్రవేశ పరీక్షలో పోటీని నెగ్గి సత్తా చాటిన విద్యార్థి



జన సముద్రం బెల్లంపల్లి,31 మార్చి : సెయింట్ మేరీ పాఠశాల బెల్లంపల్లి విద్యార్థి ప్రథం పాండే కీ ప్రతిష్టాత్మకమైన సిఓఈ లో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ జిన్ని కొరియన్ తెలిపారు.సాంఘిక సంక్షేమ గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ)లలో వచ్చే విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీ డియట్ అడ్మీషన్స్ కోసం రెండు దశల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షా ఫలితాలను సంస్థ శనివారం విడుదల చేసింది.ఈ ఫలితాల్లో సెయింట్ మెర్రీ బెల్లంపల్లి విద్యార్థి విజయ దుందుభీ మోగించారు.ఏకంగా జనరల్ క్యటగిరిలో సీటు సాధించి తమ సత్తాను చాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రీమియర్(స్టేట్)సిఓఈ లైన షేక్ పేట సిఓఈలో అడ్మిషన్లకై విడుదలచేసిన ఫలితాల్లో సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు.తీవ్రమైన పోటీని నెగ్గకొని సీటు సాధించి తమ సత్తా చాటడం అభినందనీయమని ప్రిన్సిపల్ అభినందించారు.



## బీ ఎస్ పీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి.30నల్గొండలో పార్లమెంటు సమావేశం కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నాయకులైన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ , రాష్ట్ర కోఆర్డినేటర్ బాలయ్య, రాష్ట్ర నాయకులు అయినా దయానంద వారితో పాటు సీనియర్ నాయకులు జూనియర్ నాయకులు మరి ఎందరో పాల్గొనడం జరిగింది ఇట్టి సందర్భంగా రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా కొండ లలిత బాయి నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ గా నియమించి పత్రం అందజేశారు ఇట్టి కార్యక్రమానికి వారితో పాటు మరి కొంతమంది సీనియర్ నాయకులు జిల్లా కమిటీ నాయకులు అసెంబ్లీ కమిటీ నాయకులు మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి... పల్నాడు జిల్లా సిపిఐ



జనసముద్రంన్యూస్, మార్చి 31, పల్నాడు జిల్లా, నరసరావుపేట రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించ వలసినది గా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నాడు పల్నాడు జిల్లా నరసరావుపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏరియా జనరల్ బాడీ సమావేశానికి ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షత వహించగా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అత్యంత ప్రమాదకరమైన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానన్న నరేంద్ర మోడీ ప్రత్యేక హోదా కాదు కదా కనీసం ప్రత్యేక నిధులు కూడా ఇవ్వలేదని రాష్ట్ర రాజధానికి, విశాఖ రైల్వే జోన్ కు కడప స్టీల్ ఫ్యాక్టరీకి, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేశారని ఆనాడు ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కార్పొరేట్ శక్తులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసిన మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులపై మాట్లాడుతున్నా బిజెపి ఏమీ మాట్లాడడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన కనుకూలమైన పార్టీలు ఎంత అవినీతి చేసినప్పటికిని ఎన్ని క్రిమినల్ కేసులలో ఉన్నప్పటికి వారిపై ఎలాంటి చర్యలు ఉండవని, ప్రధానమంత్రి కి అమిత్ షాకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రతిపక్ష రాజకీయాలలో ఉన్న రాజకీయ పార్టీలను ఆయా రాష్ట్రాలలో ఉన్న ప్రతిపక్ష నాయకుల పై ఈ. డి, సి. బి. ఐ కేసులను బనాయిస్తూ వారిని జైళ్లలో పెడుతూ అంబానీ ఆదాని లాంటి కార్పొరేటర్ రంగాల డబ్బుతో కూల దోస్తు ప్రతిపక్ష పార్టీలను నిట్ట నిలువునా చీలుస్తూ దుర్మార్గ రాజకీయాలు చేస్తూ తనకు అనుకూలమైన రాజకీయ విధానంతో అన్ని రాష్ట్రాలనూ వారి గుప్పెటలో పెట్టుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటర్ రంగాలకు కారు చౌకగా అప్పజెప్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. నరేంద్ర మోడీ అమిత్ షాల పన్నాగాలను ప్రజలు గమనిస్తున్నారని దేశంలో అరాచకంగా మతోన్మాదంతో దళిత మైనారిటీలను అణిచివేస్తూ హత్యలు చేస్తూ మతాల మధ్య కులాల మధ్య వైషమ్యాలు రగిలిస్తూ ప్రజల మధ్య అగాధం సృష్టిస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ చేస్తున్న దుర్మార్గమైన విధానాలను ప్రజల గమనిస్తున్నారని ఇటువంటి పార్టీ మరలా గెలిస్తే దేశం విచ్ఛిన్నకర పోకడలతో దేశం అభాసు పాలవుతుందని ప్రాంతీయ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అనేవి లేకుండా చేయాలనే బిజెపి విధానాలను ప్రజలు ఎండగట్టాలని ఆయన విమర్శించారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ బిజెపిని దానిని అనుసరించే రాజకీయ పార్టీలు టిడిపి జనసేన అధికార వైసీపీని వచ్చే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుటకు జిల్లాలో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇంకా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్,కాసా రాంబాబు, సిపిఐ నాయకులు చక్రవరం సత్యనారాయణ రాజు, వైదన వెంకట్, రోడ్డా అంజిరెడ్డి, ఎస్ దేవి తదితరులు పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మార్చి. 31దేవరకొండలోని బంజారా కాలనీలో గల షాలోమ్ చర్చి నందు క్రీస్తు ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి.పాస్టర్ అనసీయ క్రీస్తుజనన,మరణ,పునరుత్థానం గూర్చి తెలిపారు.ఈ లోకంలో మానవాళి కోసం ఏసుక్రీస్తు దేవుడే మానవునిగా భూమి మీదకు వచ్చి మానవ పాప క్షమాపణ కోసం లోక రక్షకునిగా జన్మించి,నేనే మార్గం,సత్యం,జీవం అని తెలిపిన్నటువంటి వ్యక్తి యేసుక్రీస్తు అని తెలిపారు.ఆయన ఈ భూమ్మీదనివసించి,మరణించి తిరిగి మూడవ రోజు పునరు త్థానదైనటువంటి వ్యక్తి యేసుక్రీస్తు ఒక్కడే అని తెలిపారు.కాబట్టి మానవులు అంగీకరించి, ఆయన మార్గం లోనడవాలని,సుఖ,సంతోషాలతో వుండాలని కోరారు.ఈ వేడుకలో పాల్గొన్న చాలా మంది విశ్వాసులువాళ్ళ జీవితాలలో జరిగిన సాక్ష్యాలనుపంచుకున్నారు. ఆట, పాటలు ,సాంస్కృతిక కార్యకలాపాలతోక్రీ స్తునుమహిమపరిచారు.తదనంతరం ప్రేమ విందులో పాల్గొన్నారు.పాస్టర్ అనసీయ ప్రత్యేకమైనప్రార్థనలు జరిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజిక వేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,ప్రసాద్,సంఘ పెద్దలు,సంఘ విశ్వాసులు,అన్ని వర్గాల వాళ్ళు ఈ వేడుకలో పాలు పంచుకున్నారు.

## అవ్వా తాతలపై “చంద్ర” పిడుగు

### వాలంటీర్ల సేవలు నిలిపివేయటం దురదృష్టకరం.

### వైయస్సార్సీపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్.



కందుకూరు జనసముద్రం న్యూస్ మార్చి 31 కందుకూరు :వృద్ధులైన అవ్వా తాతలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పెన్షన్లను వాలంటీర్లు పంపిణీ చేయకుండా తన తొత్తుల ద్వారా ఆపించిన చంద్రబాబు నాయుడు దుర్మార్గుడని ఏ కోశాన మానవత్వం లేదని సమాజంలో బాధిత ప్రజలకు అందిస్తున్న పెన్షన్ పైన కూడా తన అక్కస్సును వెళ్ళగక్కిన చంద్రబాబు పిడుగు లాంటివాడని అన్ని వ్యవస్థలను సమాజాన్ని ధ్వంసం చేసే చంద్ర పిడుగు అని కందుకూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతి ఇంటికి వెళ్లి కులము మతము ప్రాంతము పార్టీ చూడకుండా అర్హులైన వారందరికీ మూడు వేల రూపాయల చొప్పున జగనన్న అందించిన వైయస్సార్ పెన్షన్ కానుకను ప్రతి నెల ఒకటవ తారీఖున వారి గడప ముంగిటకు వెళ్లి అందించిన వాలంటరీలను వారి సేవలను నిలిపివేయమని పచ్చ పార్టీలు వారి తొత్తు పార్టీలు వారి అనుకూల మీడియాలు వారి జేబు సంస్థలు ఎన్నో అడ్డంకులు సృష్టించారు. వృద్ధుల పట్ల ఒంటరి మహిళల పట్ల వితంతువుల పట్ల పచ్చ పార్టీ స్వభావం బహిర్గతమైనది

## వేసవిలో స్మార్ట్ ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువ..! ఇలాంటి తప్పులు చేయకండి



అయితే, తాజా ఫీచర్లతో కూడిన ఫోన్‌లు మంచి ప్రాసెసర్, బ్యాటరీతో వస్తున్నాయి. ఇలాంటి ఫోన్లు పగిలిపోయే అవకాశాలను తగ్గిస్తుంది. చాలా కంపెనీలు లిథియం-అయాన్ బ్యాటరీలతో ఫోన్‌లను ఉత్పత్తి చేస్తాయి. అటువంటి బ్యాటరీ భాగాలు కరిగిపోతాయి. అప్పుడు ఫోన్ పేలిపోయే అవకాశం కూడా పెరుగుతుంది. ఫోన్ వేడెక్కినా లేదా బ్యాటరీ పనిచేయకపోయినా పేలిపోయే అవకాశం కూడా ఉంది.సమ్మర్ సీజన్ ప్రారంభమైంది. ఎండాకాలంలో మీరు మీ చర్మం, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకున్నట్లే, మీ గాడ్జెట్‌లను ఉపయోగిస్తున్నప్పుడు కూడా మీరు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఫోన్‌లు పేలిపోతున్నట్లు అనేక నివేదికలు వచ్చినప్పటికీ, వేసవిలో ఫోన్‌లు పేలిపోయే కేసులు ఎక్కువగా పెరుగుతాయి. గతేడాది వేసవిలో ప్రజల చేతుల్లో, జేబుల్లో ఉంచుకున్న మొబైల్ ఫోన్లు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇలాంటి అనేక కేసులు నమోదయ్యాయి. కాగా, అకస్మాత్తుగా ఫోన్ పేలిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మునుపటి డేటాను పరిశీలిస్తే, ఇతర సీజన్‌లతో పోలిస్తే వేసవిలో ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది. మొబైల్ ఫోన్ పేలిపోవడానికి గల కారణలేంటో ఇక్కడ తెలుసుకుందాం..వేసవిలో స్మార్ట్ ఫోన్ పేలిపోయే ప్రమాదం..విపరీతమైన వేడి, ఎండకు నేరుగా ఎక్స్‌పోజ్ కావడం కారణంగా ఫోన్ కూడా వేడెక్కుతుంది. అలాంటప్పుడు ఫోన్ పేలిపోయే అవకాశాలు పెరుగుతాయి. పాత స్మార్ట్‌ఫోన్‌లలో ఈ అవకాశం ఎక్కువ. అయితే, తాజా ఫీచర్లతో కూడిన ఫోన్‌లు మంచి ప్రాసెసర్, బ్యాటరీతో వస్తున్నాయి. ఇలాంటి ఫోన్లు పగిలిపోయే అవకాశాలను తగ్గిస్తుంది. చాలా కంపెనీలు లిథియం-అయాన్ బ్యాటరీలతో ఫోన్‌లను ఉత్పత్తి చేస్తాయి. అటువంటి బ్యాటరీ భాగాలు కరిగిపోతాయి. అప్పుడు ఫోన్ పేలిపోయే అవకాశం కూడా పెరుగుతుంది. ఫోన్ వేడెక్కినా లేదా బ్యాటరీ పనిచేయకపోయినా పేలిపోయే అవకాశం కూడా ఉంది.మీ ఫోన్ విషయంలో ఇలాంటి తప్పులు చేయకండి..మీరు స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు వేసవిలో మీరు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ ఫోన్ తరచుగా వేడెక్కుతుంటే లేదా హీటింగ్ సమస్యలు ఉంటే, మీరు మీ ఫోన్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.ఫోన్‌ను పర్సులో లేదా జేబులో పెట్టుకోవద్దు %--% ఎక్కువ ఎండలోకి వెళ్లినప్పుడు కూడా ఫోన్ వేడేక్కే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు ఫోన్‌తో బయటకు వెళ్లేటప్పుడు, ఫోన్‌ను మీ జేబులో లేదా పర్సులో ఎక్కువసేపు ఉంచుకోకుండా ఉండటం చాలా ముఖ్యం. ఒకవేళ ఉంచుకున్నా ఫోన్‌కి ఎండ నేరుగా తగలకుండా చూసుకోవటం ముఖ్యం. లేదంటే ఫోన్ వేడెక్కడం వల్ల పేలిపోవచ్చు. ఫోన్ కవర్ ఉపయోగించవద్దు స్మార్ట్‌ఫోన్‌పై కవర్‌ను ఉంచడం కూడా సరైనది కాదు. ఇది తాపన సమస్యలను కూడా కలిగిస్తుంది. దాంతో మీ ఫోన్ పేలిపోవచ్చు. బ్యాటరీ కూడా కారణం కావచ్చు ఫోన్ పేలడానికి బ్యాటరీ కూడా ఒక కారణం. ఎక్కువ సేపు ఛార్జింగ్ పెట్టడం వల్ల ఫోన్ బ్యాటరీపై ఎక్కువ భారం పడుతుందని, ఆపై హీటింగ్ సమస్యలు మొదలవుతాయని చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఫోన్ పేలిపోయే అవకాశం పెరుగుతుంది.మరిన్ని హ్యూమన్ ఇంట్రెస్ట్ వార్తల కోసం క్లిక్ చేయండి.

# ఢిల్లీ గెలుపు బోణీ..

## మెరిసిన పంత్, వార్నర్, పృథ్వీ షా

## చెన్నై జట్టుకు తొలి పరాజయం





విశాఖపట్నం: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఐపీఎల్ 17వ సీజన్‌లో గెలుపు బోణీ కొట్టింది. డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో ఆదివారం ఇక్కడి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ%--%వీడీసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 191 పరుగుల భారీ స్కోరు చేసింది. 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నై 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసి ఓడిపోయింది.

**ఓపెనర్ల దూకుడు...**

ఢిల్లీ జట్టుకు ఓపెనర్లు పృథ్వీ షా (27 బంతుల్లో 43బీ 4 ఫోర్లు, 2 సిక్సులు), డేవిడ్ వార్నర్ (35 బంతుల్లో 52బీ 5 ఫోర్లు, 3 సిక్సులు) శుభారంభం అందించారు. వీరిద్దరు చెన్నై బౌలర్ల భరతం పట్టి తొలి వికెట్‌కు 9.3 ఓవర్లలో 93 పరుగులు జోడించారు. ముస్తఫిజుర్ బౌలింగ్‌లో వార్నర్ రివర్స్ స్కూప్ షాట్ ఆడగా... పతిరణ డైవింగ్ చేస్తూ ఒంటిచేత్తో కళ్లు చెదిరేలా క్యాచ్ అందుకోవడంతో వార్నర్ ఇన్నింగ్స్ ముగిసింది. పది పరుగుల తర్వాత పృథ్వీ షా కూడా నిష్క్రమించాడు. ఈ దశలో మార్‌ఈ్ష (12 బంతుల్లో 18బీ 2 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి కెప్టెన్ రిషభ్ పంత్ (32 బంతుల్లో 51బీ 4 ఫోర్లు, 3 సిక్సులు) స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అయితే ఇన్నింగ్స్ 15వ ఓవర్లో పతిరణ మూడు బంతుల వ్యవధిలో అద్భుత యార్కర్లతో మార్‌ఈ్ష, స్టబ్స్ (0)ను పెవిలియన్‌కు పంపించాడు. మరో ఎండ్‌లో పంత్ తన దూకుడు కొనసాగించి 31 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకొని చెన్నైకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలకపాత్ర పోషించాడు.

**దెబ్బ కొట్టిన ఖలీల్, ముకేశ్**

క్లిష్టమైన లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన చెన్నై జట్టును 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఖలీల్ అహ్మద్ దెబ్బ కొట్టాడు. ఓపెనర్లు రుతురాజ్, రచిన్‌లను ఖలీల్ వెంటవెంటనే అవుట్ చేశాడు. దాంతో చెన్నై 7 పరుగులకే ఓపెనర్లను చేజార్చుంది. ఈ దశలో రహానే (30 బంతుల్లో 45బీ 5 ఫోర్లు, 2 సిక్సులు), మిచెల్ (26 బంతుల్లో 34బీ 1 ఫోర్, 2 సిక్సులు) మూడో వికెట్‌కు 68 పరుగులు జోడించి ఆదుకున్నారు. అయితే అక్షర్ బౌలింగ్‌లో మిచెల్ వెనుదిరగడంతో చెన్నై మళ్లీ ఇబ్బందుల్లో పడింది. ఇన్నింగ్స్ 14వ ఓవర్లో ముకేశ్ రెండు వరుస బంతుల్లో రహానే, రిజ్వీ (0)లను... ఆ తర్వాత 17వ ఓవర్లో దూబే (17 బంతుల్లో 18బీ 1 ఫోర్)ను అవుట్ చేయడంతో చెన్నై విజయ సమీకరణం క్లిష్టంగా మారింది. చివర్లో జడేజా (17 బంతుల్లో 21 నాటౌట్‌బీ 2 ఫోర్లు), ధోని (16 బంతుల్లో 37 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 2 సిక్సులు) దూకుడుగా ఆడినా ఫలితం లేకపోయింది.



## అందుకే ఓడాం: రుతురాజ్ గైక్వాడ్

బ్యాటింగ్ పవర్ ప్లేలో ఎక్కువ పరుగులు చేయకపోవడమే తమ ఓటమిని శాసించిందని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా వైజాగ్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కే 20 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రుతురాజ్ గైక్వాడ్.. పిచ్‌లో మార్పు కనిపించిందని తెలిపాడు. తొలి బ్యాటింగ్ చేసినప్పుడు బ్యాటింగ్ అనుకూలంగా ఉన్న పిచ్.. రెండో ఇన్నింగ్స్‌లో సీమ్ అయిందన్నాడు. 'పవర్ ప్లే తర్వాత మా బౌలర్లు పుంజుకున్న తీరు అద్భుతం. 190 పరుగులకు కట్టడి చేయడం బౌలర్ల నుంచి గొప్ప ప్రదర్శన. తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం సీమ్ మూవ్‌మెంట్ కనిపించింది. ఈ ఎక్స్‌ట్రా బౌన్స్, మూవ్‌మెంట్ వల్లే రచిన్ రవీంద్ర ఔటయ్యాడు. గెలుపునకు ఓటమికి ఉన్న తేడా ఇదే. ఫస్ట్ ఇన్నింగ్స్ తర్వాత ఈ లక్ష్యాన్ని మేం ఛేదిస్తామని అనుకున్నా. కానీ పవర్ ప్లేలో మేం దారుణంగా విఫలమయ్యాం. దాంతో లక్ష్యచేధనలో వెనకబడ్డాం. వేగంగా పరుగులు చేసి లక్ష్యాన్ని చేధించేందుకు తీవ్రంగా ప్రయత్నించాం. బౌలింగ్‌లో కొన్ని ఓవర్లు అద్భుతంగా వేసాం. కానీ పవర్ ప్లేలో చివరి రెండు ఓవర్లలో చాలా దారళంగా పరుగులు వచ్చాయి. రెండు విజయాల తర్వాత ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురిచేసింది. కానీ ఎలాంటి ఆందోళన లేదు'అని రుతురాజ్ గైక్వాడ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 20 ఓవర్లలో 5 వికెట్లకు 191 పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్(35 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సలతో 52), రిషభ్ పంత్(32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలతో 51) హాఫ్ సెంచరీలతో చెలరేగగా.. పృథ్వీ షా(27 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 43) మెరుపులు మెరిపించాడు. చెన్నై బౌలర్లలో మతీష పతీరణ మూడు వికెట్లు తీయగా.. ముస్తాఫిజుర్ రెహ్మాన్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 171 పరుగులే చేసి ఓటమిపాలైంది. అజింక్యా రహానే(30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలతో 45), మహేంద్ర సింగ్ ధోనీ(16 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలతో 37 నాటౌట్), డారిల్ మిచెల్(26 బంతుల్లో ఫోర్, 2 సిక్సలతో 34) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్‌కు ఓ వికెట్ దక్కింది.

# వారి వల్లే సన్‌రైజర్స్‌పై గెలిచాం!



తమ బౌలర్ల అసాధారణ ప్రదర్శనతోనే భీకర బ్యాటింగ్ లైనప్ కలిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై భారీ విజయం సాధించామని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా ఆదివారం సొంతగడ్డపై జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన గుజరాత్ టైటాన్స్ 7 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన శుభ్‌మన్ గిల్.. తమ బౌలర్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'సొంతగడ్డపై రెండు మ్యాచ్‌లు గెలవడం గొప్పగా ఉంది. ముందు ముందు టోర్నీలో మేం ఇదే జోరును కొనసాగిస్తామని ఆశిస్తున్నా. మిడిల్ ఓవర్లలో మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ముఖ్యంగా నూర్ అహ్మద్, వరల్డ్ క్లాస్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అసాధారణ ప్రదర్శన కనబర్చారు. దర్శన నల్కండే కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. మోహిత్ శర్మ తన అనుభవాన్ని చక్కగా ఉపయోగించుకున్నాడు. తనకు అచ్చొచ్చిన వికెట్‌పై యార్కర్స్, స్లోయర్ బాల్స్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. కొత్త బంతితో పరుగులు చేయడం చాలా సులువైంది. దాంతో స్లోయర్ బాల్స్‌ను లాంగర్ బౌండరీ సైడ్ హిట్ చేశాం. ఊరించే బంతి రావడంతో భారీ షాట్ ఆడుదామనుకున్నాను. కానీ బంతి బ్యాట్ క్రింది భాగంలో తాకడంతో ఔటయ్యాను. టీ20ల్లో మన ఆప్షన్స్‌తో సిద్ధంగా ఉండాలి. 160–170 పరుగులు మంచి స్కోర్ అని మేం భావించాం. ఈ క్రెడిట్ బౌలర్లందరిది. ప్రత్యర్థిని తక్కువ స్కోర్‌కే కట్టడి చేశారు. జట్టులో ప్రతీ ఒక్కరికి తమ పాత్ర ఏంటో తెలుసు. సాయి సుదర్శన్, వృద్ధిమాన్ సాహా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. మిల్లర్ ఫామ్‌లోకి వచ్చాడు. అతనికి ఎలాంటి గాయం కాలేదు. ఉక్కపోత వాతావరణం కావడంతో తిమ్మిర్లు వచ్చాయి అంతే.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(29), అబ్దుల్ సమద్(29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో మోహిత్ శర్మ మూడు వికెట్లు తీయగా.. అజ్మతుల్లా, ఉమేశ్ యాద్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్య చేధనకు దిగిన గుజరాత్ టైటాన్స్ 19.1 ఓవర్లలో 3 వికెట్లకు 168 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్(27 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 44 నాటౌట్) సాయి సుదర్శన్(45) టాప్ స్కోరర్లుగా నిలిచారు. సన్‌రైజర్స్ బౌలర్లలో షెహ్‌బాజ్ అహ్మద్, మయాంక్ మార్కండే, ప్యాట్ కమిన్స్ తలో వికెట్ తీసారు.

# మా ఓటమికి కారణం అదే: కమిన్స్



అహ్మదాబాద్ వేదికగా ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 162 పరుగులు చేసింది. అబ్దుల్ సమద్ (29బీ 14 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), అభిషేక్ శర్మ (29బీ 20 బంతుల్లో, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. మోహిత్ శర్మ (3/25) మూడు వికెట్లతో మెరిశాడు. అనంతరం ఛేదనకు దిగిన గుజరాత్ 19.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. సాయి సుదర్శన్ (45బీ 36 బంతుల్లో, 4 ఫోర్లు, 1 సిక్సర్), డేవిడ్ మిల్లర్ (44లిబీ 27 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), శుభ్‌మన్ గిల్ (36బీ 28 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) ఛేదనలో సత్తాచాటారు. అయితే మ్యాచ్ అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తమ ఓటమికి గల కారణాలు వివరించాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నిర్ణయం పేలవమైనదిగా భావించట్లేదని అన్నాడు. మరో పది నుంచి 15 పరుగులు అదనంగా చేసి ఉంటే మ్యాచ్‌ను కాపాడుకునే వాళ్లమని కమిన్స్ చెప్పాడు. 11వ ఓవర్‌లో ఆలస్యంగా బంతిని అందుకోవడం గురించి కూడా తన ప్రణాళికను కమిన్స్ వెల్లడించాడు. 'మ్యాచ్ గొప్పగా సాగింది. మేం మరో 10–15 పరుగులు చేయాల్సి ఉంది. గుజరాత్ మెరుగ్గా బౌలింగ్ చేసింది. మేం క్రమంగా వికెట్లు కోల్పోయాం. మా బ్యాటర్లలో ఎవరూ 50ం స్కోరు సాధించలేకపోయారు. ఇదే ఇరు జట్ల మధ్య వ్యత్యాసం. ఇక నా బౌలింగ్ విషయానికొస్తే.. వికెట్ మరింత స్లోగా మారుతుందని భావించి ఆలస్యంగా బౌలింగ్ చేశాను. ఆఫ్ కట్టర్స్ ప్రభావితం చూపిస్తాయనుకున్నాం" 'టాస్ విషయంలో ఎలాంటి బాధ లేదు. రెండు ఇన్నింగ్స్‌ల్లో పిచ్ ఒకేలా స్పందించింది. ఇక బ్యాటింగ్ గురించి చెప్పాలంటే.. ఇది టీ20 క్రికెట్. గత మ్యాచ్‌లో మా బ్యాటర్లు సత్తాచాటారు. ఇవాళ కూడా సానుకూలంగానే ఆడారు. కానీ వికెట్లు కోల్పోయాం" అని కమిన్స్ పేర్కొన్నాడు. నాలుగు ఓవర్లు వేసిన కమిన్స్ 28 పరుగులు ఇచ్చి ఓ వికెట్ పడగొట్టాడు.



# మెరుపుల్లేని సన్‌రైజర్స్!

## ఏడు వికెట్లతో హైదరాబాద్ ఓటమి

## మోహిత్ శర్మ అద్భుత బౌలింగ్

## రాణించిన మిల్లర్, సాయి సుదర్శన్

## గుజరాత్ టైటాన్స్‌కు రెండో గెలుపు

అహ్మదాబాద్: గత బుధవారం ఉప్పల్ స్టేడియంలో సిక్సర్ల మోతతో... బౌండరీల జాతరతో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు ఈసారి అలాంటి ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయారు. ఒక్కరు కూడా భారీ ఇన్నింగ్స్ ఆడకపోవడంతో ఐపీఎల్ 17వ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు రెండో ఓటమి ఎదురైంది. గత ఏడాది రన్నరప్ గుజరాత్ టైటాన్స్ జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అలరించి సన్‌రైజర్స్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 162 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మోహిత్ శర్మ 25 పరుగులకు 3 వికెట్లు పడగొట్టి సన్‌రైజర్స్‌ను కట్టడి చేశాడు. అనంతరం గుజరాత్ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసి ఈ టోర్నీలో రెండో విజయాన్ని అందుకుంది. ముంబై ఇండియన్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 277 పరుగులు సాధించిన సన్‌రైజర్స్ ఈసారి మెరిపించలేకపోయింది. ముంబైపై చెలరేగిపోయిన ట్రావిస్ హెడ్ (14 బంతుల్లో 19బీ 3 ఫోర్లు), అభిషేక్ శర్మ (20 బంతుల్లో 29బీ 2 ఫోర్లు, 2 సిక్సలు), క్లాసెన్ (13 బంతుల్లో 24బీ 1 ఫోర్, 2 సిక్సలు) ఈసారీ దూకుడుగా ఆడినా క్రీజులో ఎక్కువసేపు నిలువలేకపోవడం సన్‌రైజర్స్‌ను దెబ్బ తీసింది. మోహిత్ శర్మ బౌలింగ్‌లో గిల్‌కు క్యాచ్ ఇచ్చి అభిషేక్ అవుటవ్వడంతో... 10 ఓవర్లు ముగిసేసరికి సన్‌రైజర్స్ 3 వికెట్లు కోల్పోయి 74 ఇబ్బందుల్లో పడింది. చివర్లో అబ్దుల్ సమద్ (14 బంతుల్లో 29బీ 3 ఫోర్లు, 1 సిక్స్) మెరిశాడు. మెహిత్ శర్మ వేసిన చివరి ఓవర్లో హైదరాబాద్ 3 పరుగులు మాత్రమే చేసి 3 వికెట్లు కోల్పోయింది. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ సాఫీగా సాగింది. ఓపెనర్లు సాహా (13 బంతుల్లో 25బీ 1 ఫోర్, 2 సిక్సలు), శుబ్‌మన్ గిల్ (28 బంతుల్లో 36బీ 2 ఫోర్లు, 1 సిక్స్) 10 ఓవర్లలోపే పెవిలియన్ చేరాయి. అయితే సాయి సుదర్శన్ (36 బంతుల్లో 45బీ 4 ఫోర్లు, 1 సిక్స్), డేవిడ్ మిల్లర్ (27 బంతుల్లో 44 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 2 సిక్సలు) దూకుడు కొనసాగిస్తూ మూడో వికెట్‌కు 64 పరుగులు జోడించారు. సాయి సుదర్శన్ అవుటైనా... విజయ్ శంకర్ (11 బంతుల్లో 14 నాటౌట్‌బీ 2 ఫోర్లు), మిల్లర్ సంయమనంతో ఆడి ఐదు బంతులు మిగిలి ఉండగానే టైటాన్స్‌ను విజయతీరాలకు చేర్చారు.